## జేఎన్టీయూహెచ్, సర్వేజన ఫౌండేషన్‌తో ఎంవోయూ



జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీ, సర్వేజన ఫౌండేషన్‌తో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడానికి అవగాహన ఒప్పందం( ఎంవోయూ) కుదుర్చుకున్నారు. శుక్రవారం వర్సిటీలో ఎంవోయూ కార్యక్రమంలో యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ టి.కిషన్‌కుమార్‌రెడ్డి, సర్వేజన ఫౌండేషన్ ప్రతినిధిగా రిటైర్డ్ ఐపీఎస్ జనార్ధన్‌రెడ్డి అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశారు. దీనిలో భాగంగా రోడ్డు భద్రతకు సంబంధించి నెలవారీగా ఆన్‌లైన్ క్విజ్ పోటీలను నిర్వహించనున్నారు. చట్టం విఫలమైన చోట ప్రేమ పని చేస్తుందని విధానాన్ని అవలంబించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ వెంకటేశ్వర్‌రావు, అకడమిక్ అండ్ ప్లానింగ్ డైరెక్టర్ వి.కామాక్షి ప్రసాద్, సర్వేజన ఫౌండేషన్ సీవోవో ప్రవీణ్‌కుమార్, కె.సిద్ధార్థాలు ఉన్నారు.

- కేపీహెచ్‌బీ కాలనీ, అక్టోబర్ 24

## పరిశ్రమల స్థాపనపై సదస్సు

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూ ఎస్సీ, ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు శుక్రవారం గోల్డెన్ జూబ్లీ సెమినార్ హాల్‌లో పరిశ్రమల స్థాపనపై అవగాహన సదస్సు నిర్వహించారు. రిజిస్ట్రార్ డాక్టర్ కె. వెంకటేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. వి. నరసింహారెడ్డి, నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ టెక్నికల్ సర్వీసెస్ సెంటర్ డిప్యూటీ మేనేజర్ పి. అబ్దుల్‌ఖాదర్ విద్యార్థులకు పరిశ్రమల స్థాపనపై అవగాహన కల్పించారు. ఎస్సీ, ఎస్టీ సెల్ ఆఫీసర్ డాక్టర్ బి. క్రాంతికిరణ్, డాక్టర్ కె. సురేశ్‌బాబు పాల్గొన్నారు.



అబ్దుల్ ఖాదర్‌కు మొక్క అందిస్తున్న నరసింహారెడ్డి

## ప్రారంభమైన శిక్షణ తరగతులు




కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, ఇన్నోవేషన్ అండ్ స్టార్టప్స్ విభాగం ఆధ్వర్యంలో ఐడియా ల్యాబ్స్‌లో శుక్రవారం రెండురోజుల ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం ప్రారంభమైంది. 'పీసీబీ డిజైన్ అండ్ ఫ్యాబ్రికేషన్' అంశంపై శిక్షణ నిర్వహించారు. మొత్తం వివిధ కళాశాలలకు చెందిన 49మంది ఫ్యాకల్టీ శిక్షణలో పాల్గొన్నారు. శనివారం కూడా శిక్షణ కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో తమిళనాడు ఎంతు టెక్నాలజీ సొల్యూషన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ టెక్నికల్ ఇంజినీర్ ఆర్. ఎలన్‌గోవన్, స్టార్టప్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్. శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై ఒప్పందం



ఒప్పంద పత్రాలు మార్చుకుంటూ..

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాల నిర్వహణకు సంబంధించి జేఎన్‌టీయూ, సర్వేజనా ఫౌండేషన్ మధ్య శుక్రవారం ఒప్పందం జరిగింది. వీసీ ప్రొఫెసర్ టి.కిషన్‌కుమార్‌రెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధి విశ్రాంత ఐఏఎస్ డాక్టర్ బి.జనార్దన్‌రెడ్డి ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. విద్యార్థులు, యువతకు రోడ్డు భద్రతపై సదస్సులు, క్విజ్ పోటీలు నిర్వహిస్తారన్నారు. రిజిస్ట్రార్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు, అకడమిక్ అండ్ ప్లానింగ్ డైరెక్టర్ డాక్టర్ వి.కామాక్షిప్రసాద్, ఫౌండేషన్ ప్రతినిధులు ప్రవీణ్‌కుమార్, డాక్టర్ కె.సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ సేఫ్టీపై 'సర్వేజన'తో జేఎన్టీయూ ఎంవోయూ



**కూకట్ పల్లి, వెలుగు:** రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలనే లక్ష్యంతో శుక్రవారం జేఎన్టీయూ, సర్వేజన ఫౌండేషన్ మధ్య ఎంవోయూ కుదిరింది. జేఎన్‌టీయూ వైస్ చాన్స్‌లర్ డాక్టర్ టి.కిషన్ కుమార్‌రెడ్డి, సర్వేజన ఫౌండేషన్ ప్రతినిధి, రిటైర్డ్ ఐఏఎస్ డాక్టర్ బి.జనార్ధన్‌రెడ్డి ఎంవోయూపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ.. పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించటానికి అవగాహన కల్పించడమే ఎంవోయూ ఉద్దేశ్యమన్నారు. వర్సిటీ రిజిస్ట్రార్ కె.వెంకటేశ్వరరావు, అకడమిక్ అండ్ ప్లానింగ్ డైరెక్టర్ డాక్టర్ వి.కామాక్షిప్రసాద్, సర్వేజన ఫౌండేషన్ సీఈవో ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.